## క్లుప్తంగా

### ప్రాచీన ఆహార పదార్థాలతో సంపూర్ణ ఆరోగ్యం

**చంద్రగిరి:** ప్రాచీన సంప్రదాయ ఆహార పదార్థాలను తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ప్రకృతివనం ప్రసాద్ అన్నారు. శ్రీసాయినాథ్ నగర్‌లోని మోహన్‌బాబు యూనివర్సిటీ(ఎంబీయూ)లో సోమవారం సేంద్రియ వ్యవసాయం ఆరోగ్యకరమైన వంటకాలు, ఉత్పత్తులు అనే అంశంపై మదనపల్లెకు చెందిన ప్రకృతివనం ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వీసీ ప్రొఫెసర్ నాగరాజ రామారావు అధ్యక్షత వహించారు. రిజిస్ట్రార్ డాక్టర్ సారథి, రిజిస్ట్రార్ ఈశ్వరయ్య పాల్గొన్నారు.

### రేపు విశ్వంలో ఏపీఆర్‌జేసీ మోడల్ ఎంట్రెన్స్ టెస్ట్

**తిరుపతి ఎడ్యుకేషన్:** తిరుపతి వరదరాజనగర్‌లోని విశ్వం టాలెంట్ స్కూల్లో బుధవారం ఉదయం 10 గంటలకు విద్యార్థులకు ఏపీఆర్‌జేసీ మోడల్ ఎంట్రెన్స్ టెస్ట్ ఉచితంగా నిర్వహించనున్నట్టు విశ్వం విద్యా సంస్థల అధినేత, కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ ఎన్.విశ్వనాథరెడ్డి తెలిపారు. ఏప్రిల్ 25న రాష్ట్ర స్థాయిలో నిర్వహించే ప్రవేశ పరీక్షకు అనుగుణంగా ఈ నమూనా పరీక్ష నిర్వహిస్తున్నట్టు తెలియజేశారు. మరిన్ని వివరాలకు 86888 88802 / 93999 76999లో సంప్రదించాలని సూచించారు.

### ప్రమాదంలో యువకుడి మృతి

**తిరుపతి రూరల్:** ఎదురుగా వెళ్తున్న లారీని ఓవర్‌టేక్ చేయబోయి వెనుకవైపు ఢీకొన్న ఘటనలో ఓ యువకుడు అక్కడికక్కడే మృతిచెందాడు. వివరాలు.. తిరుపతి రూరల్ మండలం, మల్లంగుంట అంబేడ్కర్ కాలనీకి చెందిన దిలీప్(32) బైక్‌పై రామానుజపల్లి సర్కిల్ నుంచి వేదాంతపురం సర్కిల్ వైపు వస్తున్నాడు. బాలాజీ డెయిరీ సమీపంలో ముందు వెళ్తున్న లారీని ఓవర్‌టేక్ చేయబోయి దాన్ని వెనుక వైపు ఢీకొట్టి కిందపడ్డాడు. డివైడర్‌కు తల బలంగా తగలడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. కేసు దర్యాప్తులో ఉంది.






# 'ఆరణి' అక్రమాలు..!

ప్రజాధనానికి జవాబుదారీగా వ్యవహరించాల్సిన ఎమ్మెల్యే అయినప్పటికీ ఎక్కడ అవకాశముంటే అక్కడ అవినీతికి తెరతీసేస్తారు.. కంచే చేను మేసినట్టు ఖాళీ భూమి కనిపిస్తే కబ్జా చేసేస్తారు.. అధికారుల సంతకాలను ఫోర్జరీ చేసి ప్రభుత్వ ఖజానాకు చిల్లు పెట్టేస్తారు.. బాబాయ్ పదవిని అడ్డుపెట్టుకుని అబ్బాయ్ అక్రమాలకు పాల్పడతారు.. అన్న కుమారుడి క్రిమినల్ ఆలోచనలను సదరు ప్రజాప్రతినిధి తూచా తప్పకుండా అమలు చేసేస్తారు.. జేబులోని రూపాయి తీయరు.. యథేచ్ఛగా ఊరి మీద పడి దోచుకున్నారు.. ఎమ్మెల్యేగా నియోజకవర్గ అభివృద్ధిని గాలికి వదిలేశారు.. చివరకు చిత్తూరును సొంతం దిగమింగేశారు.. తమ అక్రమార్జనను కొనసాగించేందుకు కొత్తగా తిరుపతిని ఎంచుకున్నారు. దీంతో తిరునగరి వాసులు అప్రమత్తంగా ఉండాలని బాధితులు హెచ్చరిస్తున్నారు.

- అవినీతిలో బాబాయ్.. అబ్బాయ్ పోటాపోటీ
- ఇసుక దందాలో రూ.3 కోట్లకు పైగా స్వాహా
- తమ సిబ్బందికి సైతం ప్రభుత్వ ఖజానా నుంచి రూ.2.81 కోట్ల వేతనాలు
- కోవిడ్ కాలంలో మార్కెట్ గేటుకు రూ.52లక్షల ఎగవేత
- ఫోర్జరీ సంతకాలతో టెండర్ల భాగోతం
- చిత్తూరును సొంతం దిగమింగి.. తిరుపతికి పాకిన అనకొండలు


చిత్తూరు నగరంలోని సీతమ్స్ సమీపంలో అప్పటికే ఉన్న కూసాలను పడగొట్టి.. కబ్జా చేసిన భూమిలో కొత్తగా నాటించిన కూసాలు


చిత్తూరు మునిసిపల్ కమిషనర్‌తో పాటు అధికారుల సంతకాలు ఫోర్జరీ చేసిన 'ఆరణి'

**చిత్తూరు అర్బన్ :** ప్రజలకు చిత్తశుద్ధితో సేవ చేయాల్సిన పదవిని 'ఆరణి' తన స్వార్థానికి వినియోగించుకున్నారు. వందల ఎకరాల ప్రభుత్వ భూమిని చెరపట్టారు. ఆయన అడుగు జాడల్లోనే వారి అన్న కుమారుడు సైతం భూ దందాలు చేస్తూ రూ.కోట్లకు పడగెత్తాడు. వీరి ఆగడాలను అడ్డుకోవడం ఎవరి తరం కాలేదు. చిత్తూరు 'శ్రీనివాసుడి' అక్రమాలు ఓవైపు .. అబ్బాయ్ క్రిమినల్ ఆలోచనలు చూసి ప్రజలు 'శివ' శివా..! అనుకుంటున్నారు. వీళ్లకు ప్రభుత్వ భూములా...? ప్రైవేటు భూములా అనే తేడాలేదు. తమకు నచ్చిందంటే కబ్జా చేసి కంచెలు వేసేస్తారు. చిత్తూరు బాబాయ్ 'ఆరణి'.. అబ్బాయ్ 'శివ' అవినీతి పర్వంలో కొన్ని..

### ఫోర్జరీ మాయలు..!

- కరోనా సమయంలో చిత్తూరు మార్కెట్‌గేటు తన బినామీల పేరిట సొంతం చేసుకున్న 'ఆరణి'.. చిన్నా,చితకా వ్యాపారుల ముక్కుపిండి రూ.కోట్లు వసూలు చేశారు. అయినప్పటికీ కరోనా సమయంలో తాము ఆశించిన నగదు వసూలు కాలేదని, ఈ మొత్తాన్ని మాఫీ చేయాలని అధికారులను అడ్డుపెట్టుకుని కౌన్సిల్‌లో తీర్మానం చేయించారు. ఫలితంగా కార్పొరేషన్ ఖజానాకు రూ.52 లక్షల నష్టం వాటిల్లింది.
- బూత్‌బంగ్లాను తలపించే 'ఆరణి' ఇంట్లో, తన కంపెనీల్లో పనిచేయడానికి కొత్త స్కెచ్ వేశారు. తమ వద్ద పనిచేసే 27 మందిని మున్సిపల్ కార్పొరేషన్‌లో అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులుగా చేర్పించారు. సొంత పనులకు వీళ్లను వాడుకుని, కార్పొరేషన్ నుంచి నెలకు రూ.18 వేల చొప్పున వేతనాలు ఇచ్చేలా చక్రం తిప్పారు. ఇలా 27 మందికి 58 నెలల పాటు రూ.2.81 కోట్లను వేతనాల రూపంలో కొల్లగొట్టారు.
- ఇక 2017లో బెంగళూరు గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో ఓ టెండర్‌లో పాల్గొనేందుకు 'ఆరణి' కంపెనీకి ఏదైనా కార్పొరేషన్‌లో రూ.వంద కోట్లకు పనులు చేసినట్లు ధ్రువీకరణ పత్రం కావాల్సి వచ్చింది. దీనికోసం చిత్తూరులోని ఇరువారం నుంచి గంగినేనిచెరువు వరకు కాలువ పనులు, చెరువుకట్టపై అభివృద్ధి పనులను చేసినట్లు ఓ సర్టిఫికెట్‌ను బెంగళూరు మహానగర పాలక (బీబీఎంపీ) అధికారులకు అందజేశారు. రూ.280 కోట్ల విలువైన ఈ పనుల్లో తాము తొలివిడతగా రూ.19.35 కోట్ల పనులు పూర్తి చేసినట్లు, దీనికి చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ బిల్లులు కూడా ఇచ్చేసిందని అందులో పేర్కొన్నారు. చిత్తూరు మున్సిపల్ కమిషనర్, ఇంజినీర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, అసిస్టెంట్ ఇంజనీర్ సంతకాలను ఫోర్జరీ చేసి బీబీఎంపీ టెండర్లలో పాల్గొన్నారు. బెంగళూరు అధికారులకు అనుమానం వచ్చి, దీనిపై చిత్తూరు మున్సిపల్ అధికారులకు లేఖ రాశారు. దీన్ని 'ఆరణి' తొక్కిపెట్టడంతో ఏకంగా బీబీఎంపీ అధికారులు చిత్తూరు కార్పొరేషన్ కార్యాలయానికి నేరుగా వచ్చి ఇక్కడి అధికారులను సంప్రదించారు. ధ్రువీకరణ పత్రంలోని సంతకాలు తమవి కాదని, అవి ఫోర్జరీ సంతకాలని తేల్చిచెప్పారు. దీంతో 'ఆరణి' కంపెనీపై బీబీఎంపీ అనర్హత వేటువేసింది. అయితే ఇది ఎవరి కంటాపడకుండా 'ఆరణి' వాస్తవాలను తొక్కిపెట్టేశారు. ఇన్నాళ్లకు పాపం పండడంతో నిజం వెలుగుచూసింది.
- చిత్తూరు మండలంలో 'ఆరణి' చేసిన ఇసుక దందా అంతా ఇంతాకాదు. తన కంపెనీకు చెందిన భారీ యంత్రాలతో యథేచ్ఛగా ఇసుకను తవ్వేసి ఇతర ప్రాంతాలకు తరలించి అమ్మేశారు. ఇలా మూడేళ్ల పాటు సుమారు రూ.3.24 కోట్ల విలువైన ఇసుక అక్రమాలకు పాల్పడ్డారు.

### భూ బకాసురుడు..!

చిత్తూరులో ఆరణి చేసిన భూ దందాలనే ఆదర్శంగా తీసుకున్న శివ అక్రమాలకు అడ్డూ అదుపులేకుండా పోయింది. చిత్తూరు భూ బకాసురుడిగా పేరుతెచ్చుకున్న తన బాబాయ్ 'ఆరణి' చేసిన అక్రమాల్లో శివ తనవంతు పాత్రను పోషించాడు.

- గుడిపాల మండలంలోని పానాటూరు వద్ద 22 ఎకరాల ప్రభుత్వ భూమిని తన బంధువుల పేరిట పట్టా ఇప్పించుకున్నాడు. దీనికి ప్రస్తుతం గేటు ఏర్పాటుచేసి పంటలు పండిస్తున్నారు.
- చిత్తూరు–బెంగళూరు బైపాస్ రోడ్డులో సీతమ్స్ కళాశాల సమీపంలో 74–తిమ్మసముద్రం రెవెన్యూ భూముల వద్ద ఓ అనామకుడి నుంచి రూ.కోటి విలువ చేసే భూములను బలవంతంగా లాక్కున్నారు. అసలు పట్టాదారులపై దౌర్జన్యం చేసి మరీ 2,800 అడుగుల భూమిని కబ్జా చేశారు. భూమికి సొంతవాళ్లు ఏర్పాటు చేసుకున్న ఫెన్సింగ్‌ను తొలగించి కొత్తగా కూసాలను నాటించేశారు.
- చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయాన్ని తన అడ్డాగా మార్చుకున్న 'ఆరణి' అన్నకొడుకు.. ఉద్యోగుల సంఘ గౌరవాధ్యక్షుడిగా తనకు తానే ఓ పదవిని సృష్టించుకున్నాడు. పట్టణ ప్రణాళిక విభాగం నుంచి రూ.5 లక్షలు, రెవెన్యూ విభాగం నుంచి రూ.2 లక్షలు, ప్రజారోగ్య విభాగం నుంచి రూ.50 వేలు చొప్పున ప్రతీ నెలా మున్సిపల్ అధికారుల నుంచి మామూళ్లను ముక్కుపిండి మరీ వసూలు చేశాడు.

ఇన్ని అక్రమాలుచేసిన 'ఆరణి' తన అన్నకొడుకుతో కలిసి తిరుపతికి మకాం మార్చారు. ప్రస్తుతం ఎన్నికల్లో పోటీచేస్తున్న 'ఆరణి' గురించి నిజాలు తెలిసిన తిరుపతి వాసులు ఆందోళన చెందుతున్నారు. ఇంతటి ఘనుడిని అందలం ఎక్కిస్తే తిరుమల శ్రీనివాసుడికే నామాలు పెట్టడం ఖాయమని భయపడుతున్నట్లు సమాచారం.

# ఆశీర్వదించండి..మీ బిడ్డగా సేవ చేస్తా!

- ప్రజల ముంగిటకే సంక్షేమ పథకాలు
- రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా చంద్రగిరి నియోజకవర్గ అభివృద్ధి
- జనవాహినితో మంగళం పంచాయతీలో జోరుగా ఎన్నికల ప్రచారం
- తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి


బహిరంగ సభలో మాట్లాడుతున్న తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

**తిరుపతి మంగళం:** 'మీ ఓటుతో ఆశీర్వదించండి.. మీ బిడ్డగా సేవ చేస్తా'నని తుడా చైర్మన్, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి తెలిపారు. మంగళం పంచాయతీలో సోమవారం ఆ పంచాయతీ ఇన్‌చార్జ్, అధ్యక్షులు చిలమంద హరికృష్ణ ఆధ్వర్యంలో 'మన ఊరికి.. మన మోహిత్' కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళం ఆర్టీవో కార్యాలయం నుంచి చిలమంద హరికృష్ణ నేతృత్వంలో వందల బైక్‌లతో మంగళం పంచాయతీలోని ప్రతి కాలనీలో యువత భారీ ర్యాలీ నిర్వహించారు. పంచాయతీలో అడుగడుగునా మహిళలు హారతులు పట్టి, గజమాలలతో సత్కరిస్తూ అపూర్వ స్వాగతం పలికారు. అనంతరం నారా చంద్రబాబునాయుడు కాలనీలో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి నిర్వహించిన సభకు జనం పోటెత్తారు. జై జగన్, జై మోహిత్‌రెడ్డి అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలోనే ఏపీ అగ్రభాగాన కొనసాగాలంటే జగనన్న ప్రభుత్వం తిరిగి రావాలని స్పష్టం చేశారు. చంద్రగిరి నియోజకవర్గంలో ఎక్కడికెళ్లినా ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తోందన్నారు. సీఎం జగనన్న అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలే ఇందుకు నిదర్శనమన్నారు. రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలోనైనా ఏదైనా ప్రజాప్రయోజన కార్యక్రమం చేపట్టాలంటే.. ముందుగా చంద్రగిరిలో ఎలా చేశారో తెలుసుకొని.. ఇతర ప్రాంతాలలో చేపట్టిన పరిస్థితిని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తీసుకొచ్చారని గుర్తుచేశారు. చంద్రగిరి నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఒక ప్రత్యేక నియోజకవర్గంగా తీర్చిదిద్దారని కొనియాడారు. మంగళం పంచాయతీలో ఎన్నడూ లేనంతగా సుమారు రూ.9కోట్లతో అభివృద్ధి పనులు చేసిన ఘనత తన తండ్రి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికే దక్కుతుందన్నారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా చంద్రగిరి అసెంబ్లీ నుంచి అవకాశం కల్పిస్తే.. కనీవినీ ఎరుగని రీతిలో చంద్రగిరి అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.


స్థానికులను ఆప్యాయంగా పలకరిస్తున్న మోహిత్‌రెడ్డి

**మంగళంలో జోరుగా ఎన్నికల ప్రచారం**

మంగళంలోని మిట్టగాంధీపురం, మంగళం గ్రామంలో పార్టీ డివిజన్ అధ్యక్షులు ప్రళయకావేరి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి గడపలోనూ మోహిత్‌రెడ్డికి హారతులు పట్టి నీరాజనం పలికారు. అనంతరం మంగళం గ్రామంలో నిర్వహించిన సభలో మోహిత్‌రెడ్డి మాట్లాడుతూ 'ఓట్లు వేసి నన్ను ఆశీర్వదించండి.. మీ ఇంటి బిడ్డగా సేవలందిస్తా'నని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ వరలక్ష్మి రాంబాబు, ఉప సర్పంచ్ బైరెడ్డి రమేష్, ఎంపీటీసీ లక్ష్మీగణేష్, మంగళం పంచాయతీ అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి, పార్టీ నాయకులు గుణశేఖర్‌రెడ్డి, బత్తల గోపి, ఎస్సీసెల్ బాబు, మణి, వెంకటేష్, లక్ష్మయ్య, దినేష్, కన్నయ్య, విజయ, పుష్పరాజ్, బాబ, గిరి, రహీమ్ పాల్గొన్నారు.

**తిరుచానూరులో సైకిల్‌కు ఎదురు దెబ్బ**

**తిరుపతి రూరల్:** తిరుపతి రూరల్ మండలంలో వైఎస్సార్‌సీపీ దూకుడు పెంచింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ ఫలాలు, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి చేసిన అభివృద్ధి, సేవా కార్యక్రమాలకు పల్లె పల్లెలో విశేష ఆదరణ లభిస్తోంది. మేజర్ పంచాయతీ తిరుచానూరులో సైతం పెద్ద సంఖ్యలో యువత వైఎస్సార్‌సీపీలో చేరారు. సోమవారం తుమ్మలగుంట నివాసం వద్ద తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సమక్షంలో సర్పంచ్ రామచంద్రారెడ్డి, ఎంపీటీసీ నరేష్‌రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీకి చెందిన చందు, తరుణ్, రాజు, శశి, రమేష్, క్రాంతి, రాకేష్, సాయి, హేమంత్, ఉదయ్‌తోపాటు మొత్తం 25 మంది వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి మోహిత్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం వారందరీ ఎంపీటీసీ నరేష్‌రెడ్డి పేరు పేరున పరిచయం చేశారు. ఎంపీటీసీ నరేష్, వెంకటేష్, మునీంద్రా, హరి, 6వ వార్డ్ మెంబర్ రవి పాల్గొన్నారు.


వైఎస్సార్‌సీపీలో చేరిన యువతతో తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, ఎంపీటీసీ నరేష్‌రెడ్డి

### వరప్రసాద్‌కు బీఎండబ్ల్యూ కారు


వరప్రసాద్‌రావు వెలగపల్లి

**తిరుపతి అర్బన్:** తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గ ఎంపీ అభ్యర్థిగా భారతీయ జనతాపార్టీ తరపున వెలగపల్లి వరప్రసాద్ రావు సోమవారం తిరుపతి కలెక్టరేట్‌లో నామినేషన్ వేశారు. ఆయన తన నామినేషన్‌ను ఆర్వోకు అందజేశారు. ఈ సందర్భంగా తాను సమర్పించిన అఫిడవిట్‌లో తనకు బీఎండబ్ల్యూ కారు ఉన్నట్టు పేర్కొన్నారు.

**అఫిడవిట్ వివరాలు**

అభ్యర్థి– వరప్రసాద్‌రావు వెలగపల్లి
పార్టీ – భారతీయ జనతాపార్టీ
విద్యార్హత –పీహెచ్‌డీ, ఆంధ్ర యూనివర్సిటీ, విశాఖపట్నం
ఆయన పేరుపై బంగారం– రూ.8వేలు
భార్య వద్ద బంగారం – రూ.27,00,000
ఆయన చేతుల్లో నగదు– రూ.30,545
భార్య చేతిలో నగదు– రూ.4,130
ఆయన పేరుపై చరాస్తులు– రూ.4,55,83,458
భార్య చరాస్తులు – రూ.8,56,67,042
భార్యపై స్థిరాస్తులు –రూ.3,10,48,300
ఆయన అప్పులు –రూ.30,97,323
భార్య అప్పులు –రూ.1,46,86,352
భార్యపేరుతో ఉన్న భవనాలు విలువ– రూ.60,00,000
బీఎండబ్ల్యూ కారు– రూ.20,50,3000
ఆయన పేరుపై బ్యాంక్‌లో నగదు డిపాజిట్లు – రూ.2,02,63,633
ఆయన భార్యపై బ్యాంక్‌లో నగదు డిపాజిట్లు– రూ.10,72,989
కేసులు – లేవు

### రుణం సొమ్ము కాజేసిన సైబర్ నేరగాళ్లు

**శ్రీకాళహస్తి:** మాజీ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి పేరు మీద ఓ ప్రైవేటు బ్యాంక్‌లో రుణం అప్లై చేసి కాజేసిన ఘటన పట్టణంలో సంచలం రేపింది. వివరాలు.. అమరజ్యోతి కల్యాణ మండపం, బాలాజీలైన్‌లో నివసిస్తున్న మాజీ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి అరుణ్‌కుమార్‌కు ఆరోగ్యం సరిలేక ఇంట్లోనే ఉంటున్నాడు. మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో ప్రైవేటు బ్యాంకు హెడ్ ఆఫీస్ బాంబే నుంచి ఫోన్ చేస్తున్నామని చెప్పారు. బ్యాంక్‌లో మీ వీకేవైసీ, డీటైల్స్ అప్‌డేట్ చేయాలని చెప్పారు. డీటైల్స్ ఇస్తే ఓటీపీ వస్తుందని నమ్మబలికారు. వెంటనే తన పేరుమీద ఆ ప్రైవేటు బ్యాంక్ నుంచి రూ.1,72,219 డిపాజిట్ అయినట్లుగా మెసేజ్ వచ్చింది. తర్వాత పది నిమిషాలకు రూ.30 వేలు, మరో మూడు నిమిషాలకు రూ.50 వేలు, ఇంకో మూడు నిమిషాలకు రూ.50 వేలు చొప్పున డెబిట్ అయ్యింది. చివరగా రూ.40 వేలు డెబిట్ అయ్యింది. వెంటనే సైబర్ క్రైమ్‌కు ఫిర్యాదు చేశారు. కాగా 7893203985 నంబర్‌తో ఫోన్ కాల్ వచ్చినట్టు బాధితుడు తెలిపారు.




# పదిలో ప్రైవేటు హవా..

**ప్రసన్నభారతి ఉత్తమ ఫలితాలు**


విద్యార్థులతో కె.ఈశ్వరయ్య

**తిరుపతి ఎడ్యుకేషన్:** పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ప్రసన్న భారతి పాఠశాల విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించారు. ఈ ఫలితాల్లో ఎం.దివ్యశ్రీ 589, సి.రాజరాజేశ్వరి 585, ఎంపి.పూర్విత 584 మార్కులు సాధించారు. వీరితో పాటు 24మంది 550కిపైగా మార్కులు, 41మంది 500కిపైగా మార్కులు సాధించినట్లు ఆ పాఠశాల వ్యవస్థాపకుడు కె.ఈశ్వరయ్య తెలిపారు.

**రెడ్‌చెర్రీస్ విజయ దుందుభి**


విద్యార్థులతో రెడ్‌చెర్రీస్ డైరెక్టర్ సునీల్‌కుమార్‌రెడ్డి

పదో తరగతి పబ్లిక్ పరీక్షా ఫలితాల్లో తిరుపతిలోని రెడ్‌చెర్రీస్ పాఠశాల విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించి విజయదుందుభి మోగించారు. ఈ ఫలితాల్లో బి.ధన్యశ్రీ 595, ఈ.జాహ్నవి 594, కేవీ.చైతన్య 593, వి.మౌనిష్, ఎ.అనుష, ఎస్.ప్రియవర్షిణి 591మార్కులు సాధించారు. వీరితో పాటు 134మందికిపైగా విద్యార్థులు 500కుపైగా మార్కులు సాధించారని ఆ పాఠశాల డైరెక్టర్ సునీల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. అనంతరం విద్యార్థులను అభినందించారు.

**పది ఫలితాల్లో సిల్వర్ ఓక్స్ ప్రతిభ**


సిల్వర్‌ఓక్స్ పాఠశాల విద్యార్థులతో కేఎస్.వాసు

పదో తరగతి పబ్లిక్ పరీక్షా ఫలితాల్లో భవానీనగర్‌లోని సిల్వర్ ఓక్స్ పాఠశాల విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించారు. జి.జతిన్ భరద్వాజ్ 598, ఆర్.శ్రీహరి 592, ఎస్.అఫిక 589మార్కులు సాధించారు. పరీక్షకు హాజరైన విద్యార్థులందరూ ఉత్తీర్ణత సాధించినట్లు ఆ పాఠశాల అధినేత కేఎస్.వాసు తెలిపారు. శ్రీవేంకటేశ్వర చిల్డ్రన్స్ హైస్కూల్ విద్యార్థులు పి.గాయత్రి, ఎం.ఢిల్లీకుమార్‌లు 593, బి.కీర్తిశ్రీ, టి.పూజిత 592, ఎం.మునిపునీత్‌రెడ్డి, కె.నితీష్, కె.రూప్‌తేజ్, వి.వర్షిణి, ఎస్.రిషిత 589 మార్కులు సాధించినట్లు తెలిపారు.

**ప్రతిభ చాటిన రత్నం విద్యార్థులు**


ఉత్తమ మార్కులు సాధించిన రత్నం విద్యార్థులు

రత్నం విద్యాసంస్థల విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించారు. ఆర్.చందన 592, ఇన్షాఖాన్ 588, పావన వెంకట కృష్ణ 587, పూజ, శ్రీవర్షిణి 586 మార్కులు సాధించారు. వీరితో పాటు 580కిపైగా మార్కులు 15 మంది, 550కిపైగా మార్కులు 47 మంది సాధించారు. వీరిని ప్రిన్సిపల్స్ పురుషోత్తమరెడ్డి, రవి, మేనేజర్ వంశీకృష్ణ అభినందించారు.

**పది ఫలితాల్లో భాష్యం ప్రతిభ**


విద్యార్థులతో భాష్యం జోనల్ ఇన్‌చార్జ్ లక్ష్మణ్ తదితరులు

పదో తరగతి ఫలితాల్లో తిరుపతిలోని భాష్యం విద్యాసంస్థ విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించారు. ఈ ఫలితాల్లో జి.దీపికశ్రీ 597మార్కులు సాధించింది. అలాగే జి.ప్రేమ్‌కుమార్, కె.అబ్దుల్ ఫైజాన్‌లు 593, కె.జాష్మిత, వై.హరజీత్‌రెడ్డిలు 592, ఎల్.వేదికకృష్ణ, ఎస్.తనీష్‌లు 590మార్కులు సాధించారు. వీరితోపాటు 550కిపైగా మార్కులు 67మంది, 500కుపైగా 141మంది సాధించారు. భాష్యం జోనల్ ఇన్‌చార్జ్ లక్ష్మణ్ అభినందించారు.

**గీతం విద్యార్థుల ప్రతిభ**


గీతం విద్యార్థులు

గీతం విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించి ప్రతిభ చాటారు. కె.భాను ప్రకాష్ 590 మార్కులు సాధించాడు. పరీక్షకు హాజరైన 67మంది విద్యార్థుల్లో 52మంది 500కిపైగా మార్కులు సాధించినట్లు చైర్‌పర్సన్ పాలడుగు విజయ, కరస్పాండెంట్ తమ్మినేని వెంకటేశ్వర్లు, ప్రిన్సిపల్ కిన్నెర శ్రీదేవి తెలిపారు.

## క్లుప్తంగా

### లిటిల్ ఏంజెల్స్ ప్రతిభ



**తిరుపతి ఎడ్యుకేషన్:** పదో తరగతి పబ్లిక్ పరీక్షా ఫలితాల్లో కేశవాయనిగుంటలోని లిటిల్ ఏంజెల్స్ పాఠశాల విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారు. ఈ ఫలితాల్లో బి.లావణ్య 553, జె.జ్ఞానేశ్వరి 542, ఎం.లోహిత్ 513మార్కులు సాధించారు. వీరిని ఆ పాఠశాల అధినేత ఎం.రమాదేవి, కరస్పాండెంట్ కె.రాజగోపాల్‌రెడ్డి అభినందించారు.

### మాతృశ్రీ ప్రభంజనం



తిరుపతి రైల్వేకాలనీలోని మాతృశ్రీ పాఠశాల విద్యార్థులు పది ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారు. ఈ ఫలితాల్లో కె.నందకిశోర్ 594 మార్కులు సాధించినట్లు ఆ పాఠశాల కరస్పాండెంట్ కె.సుధాకర్‌నాయుడు తెలిపారు. పరీక్షకు హాజరైన 66 మంది తమ విద్యార్థులు పాసయ్యారని, వీరిలో 44 మంది 500 పైగా మార్కులు సాధించారని తెలిపారు. అనంతరం విద్యార్థులను ఆయన అభినందించారు.

### శ్రీచైతన్య విజయ భేరి



పదో తరగతి పబ్లిక్ పరీక్షా ఫలితాల్లో తిరుపతిలోని శ్రీచైతన్య విద్యాసంస్థ విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారని ఆ విద్యాసంస్థ ఏజీఎం సురేష్ తెలిపారు. ఈ ఫలితాల్లో తమ విద్యార్థి పి.సాయిలాస్య 598, ఎం.వన్సిక, జె.శ్రావణి 597, బి.లక్ష్మీప్రియ, జాన్ విక్టర్, లక్ష్మీతేజ, లక్ష్మీమానస, కె.సాహిత్, జోషిణి, షేక్ రుహినాజ్, మానస కృష్ణ 595మార్కులు సాధించినట్లు తెలిపారు. 590కిపైగా 40మంది, 580కిపైగా 147మంది, 560కిపైగా 192 మంది విద్యార్థులు మార్కులు సాధించారని తెలిపారు. అనంతరం వారిని అభినందించారు.

### సత్తా చాటిన ప్రశాంత్ విద్యార్థులు



పదో తరగతి పబ్లిక్ పరీక్షా ఫలితాల్లో ప్రశాంత్ పాఠశాల విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించి ప్రతిభ చాటారు. ఈ ఫలితాల్లో కె.ఢిల్లీరాణి 597, ఎస్.నిస్సార్ 593, పి.రిషిత 591మార్కులు సాధించారు. వీరితో పాటు 60 శాతానికి పైగా తమ విద్యార్థులు 500కుపైగా మార్కులు సాధించినట్లు ఆ పాఠశాల అధినేతలు వి.చంద్రశేఖర్ రెడ్డి, వి.సుధారాణి, డైరెక్టర్లు వి.ప్రశాంత్‌రెడ్డి, వి.వివేక్‌రెడ్డి తెలిపారు. అనంతరం విద్యార్థులను అభినందించారు.

# జగన్‌తోనే సామాజిక న్యాయం



మాట్లాడుతున్న డెప్యూటీ మేయర్ ముద్రనారాయణ

**తిరుపతి కల్చరల్:** రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మంత్రి పదవులతో బలిజలకు సముచిత స్థానం కల్పించారని వైఎస్సార్ సీపీ బలిజ నేతలు స్పష్టం చేశారు. సోమవారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డెప్యూటీ మేయర్ ముద్రనారాయణ, వైఎస్సార్ సీపీ నేత, బలిజ జేఏసీ కన్వీనర్ నీలం బాలాజీ మాట్లాడుతూ బలిజలపై కూటమి నేతలు చూపుతున్న కపట ప్రేమపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుపతిలో బలిజ భవనంపై తప్పుడు మాటలు మాట్లాడుతూ ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డిపై విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. బలిజ భవన్ స్థల పరిరక్షణకు భూమన రూ.5 లక్షలు అందించి ప్రహరీ నిర్మాణానికి తోడ్పడ్డారన్నారు. రాజకీయ పదవుల కోసం పార్టీలు మార్చే ఆరణి శ్రీనివాసులు, వరప్రసాద్ కేవలం తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో తిరుపతి ప్రజలు ఓటుతో తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. కార్పొరేటర్ పొన్నాల చంద్ర, టౌన్ బ్యాంక్ డైరెక్టర్లు వెంకటేష్ రాయల్, అనిల్ రాయల్, నేతలు డిష్ చంద్ర, దూది శివ, వెంకటేశ్వర్లు దినేష్ రాయల్ పాల్గొన్నారు.

### ప్రజలకు ఏంకావాలో తెలిసిన నాయకుడు భూమన



ప్లకార్డులతో ధన్యవాదాలు తెలుపుతున్న తిరుమల వైఎస్సార్ సీపీ నేతలు

**తిరుపతి కల్చరల్:** ప్రజలకు ఏంకావాలో తెలిసి వాటిని నెరవేర్చి ఆదిరించే గొప్ప మనస్తత్వం కలిగిన నాయకుడు టీటీడీ చైర్మన్, ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి అని తిరుమలవాసులు కొనియాడారు. సోమవారం ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడారు. ప్లకార్డులు ప్రదర్శిస్తూ ఎమ్మెల్యే భూమనకు కృతజ్ఞతలు తెలిపారు. తిరుమల వైఎస్సార్ సీపీ అధ్యక్ష, కార్యదర్శులు చిన్నముని, శ్రీనివాస యాదవ్ మాట్లాడుతూ దశాబ్దాలుగా తిరుమలలో స్థానికులు పడుతున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిన ఏకైక ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి అని తెలిపారు. తిరుమలవాసుల పిల్లలకు ఉన్నత విద్యను అందించాలనే లక్ష్యంతో సింఘానియా గ్రూప్ వారితో ఒప్పందం చేసుకొని తిరుమలలో ఎస్వీ హైస్కూల్ విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించారన్నారు. తిరుమల బాలాజీ నగర్‌లో గ్రౌండ్‌ను అభివృద్ధి చేశారని తెలిపారు. తిరుమల వైఎస్సార్ సీపీ నేతలు శరత్ యాదవ్, చందు రాయల్, మాధవ, సుబ్బు పాల్గొన్నారు.

### క్యాన్సర్‌పై అవగాహన అవసరం

**తిరుపతి సిటీ:** యువత క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని వీసీ వి.శ్రీకాంత్‌రెడ్డి సూచించారు. ఎస్వీయూ పాపులేషన్ స్టడీస్, సోషల్ వర్క్ అండ్ సెంటర్ ఫర్ ఉమెన్ స్టడీస్ సంయుక్త ఆధ్వర్యంలో శ్రీనివాస ఆడిటోరియంలో సోమవారం క్యాన్సర్ అండ్ హెచ్‌పీవీ వ్యాక్సిన్ అనే అంశంపై జరిగిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. స్విమ్స్ అంకాలజీ విభాగాధ్యక్షుడు డాక్టర్ ప్రశాంత్ మాట్లాడుతూ యువత క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కలిగి ఉండడం అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ స్టడీస్ డీన్ సాయిసుజాత, ఎస్వీయూ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ పద్మనాభం, పాలకమండలి సభ్యులు ప్రొఫెసర్ సుమకిరణ్, పాపులేషన్ స్టడీస్ డీన్ చంద్రశేఖరయ్య, హేమంత్ కుమార్ పాల్గొన్నారు.

### రెచ్చగొట్టాలని చూస్తే ఊరుకోం

**తిరుపతి కల్చరల్:** కార్యకర్తలను రెచ్చగొట్టి దాడులతో భయపెట్టాలని కూటమి నేతలు ప్రయత్నిస్తే ఊరుకోమంటూ వైఎస్సార్ సీపీ యువజన విభాగం నేతలు హెచ్చరించారు. సోమవారం ప్రెస్‌క్లబ్‌లో వైఎస్సార్ సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు ఆరే.అజయ్‌కుమార్, పసుపులేటి సురేష్ మాట్లాడారు. తిరుపతిలో వైఎస్సార్‌సీపీ నేత అనిల్‌రెడ్డిపై టీడీపీ, జనసేన క్రూర మృగాలు, గంజాయి బ్యాచ్ దాడి చేయడానికి కూటమి నేతల రెచ్చగొట్టే వ్యాఖ్యలే కారణమని తెలిపారు. రాజకీయ లబ్ధి కోసం పార్టీలు మార్చే వలస పక్షి ఆరణి శ్రీనివాసులు అని, ఆరణి ఆగడాలు తిరుపతిలో చెల్లవని గుర్తించాలన్నారు. యువజన విభాగం నాయకుడు కార్తీక్ పాల్గొన్నారు.

### మహిళా వర్సిటీ వీసీకి థాయ్‌లాండ్ ఆహ్వానం

**తిరుపతి సిటీ:** థాయ్‌లాండ్‌లోని బ్యాంకాక్‌లో ఈ నెలలో జరగనున్న మహిళా పారిశ్రామికవేత్తల ట్రైనింగ్ మాడ్యూల్స్ ప్రారంభోత్సవానికి పద్మావతి మహిళా వర్సిటీ వీసీ డీ.భారతికి ఆహ్వానం అందింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా పారిశ్రామికవేత్తలు డిజిటల్ టూల్స్ ద్వారా తమ వ్యాపారాన్ని దేశ, విదేశాలలో అభివృద్ధి చేసుకునేందుకు ట్రైనింగ్ మాడ్యూల్స్ ఉపయోగపడతాయన్నారు. దీంతో పాటు ఇండోనేషియాలోని ఉదయానా వర్సిటీతో మహిళా వర్సిటీ అకడమిక్ కొలాబరేషన్ కోసం సంప్రదింపులు జరుపనున్నట్లు తెలిపారు. ఆమెతోపాటు ఇంటర్నేషనల్ రిలేషన్స్ డీన్ ప్రొఫెసర్ పి.విజయలక్ష్మి బ్యాంకాక్ వెళ్లనున్నారు.

### ప్రతిభ చాటిన టీటీడీ పాఠశాలల విద్యార్థులు

**తిరుపతి(అలిపిరి):** పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో టీటీడీ విద్యాసంస్థలు విజయ దుందుభి మోగించాయి. టీటీడీ జనరల్ పాఠశాలలు సరాసరి 98 శాతం ఉత్తీర్ణత సాధించాయి. తిరుపతి, భీమవరం బధిర పాఠశాలలు 100 శాతం ఫలితాలు సాధించినట్లు డీఈఓ భాస్కర్‌రెడ్డి తెలిపారు. కార్పొరేట్ పాఠశాలలతో పోటీ పడి తిరుపతిలోని శ్రీవేంకటేశ్వర హైస్కూల్‌లో 589, 585, 582 మార్కులు, శ్రీ కోదండ రామస్వామి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో 585, 583, 582 మార్కులు విద్యార్థులు సాధించారు. తిరుమల శ్రీ వేంకటేశ్వర హైస్కూల్ విద్యార్థులు 581 మార్కులు సాధించి టీటీడీ పాఠశాల ప్రతిష్టను మరింత ఇనుమడింప చేశారు.

### సత్తా చాటిన శశి పాఠశాల





**తిరుపతి ఎడ్యుకేషన్:** శశి పాఠశాల విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించారు. ఈ ఫలితాల్లో వి.తన్మయి 591, అజ్మీరభాను, తేజస్విని 581 మార్కులు సాధించారని సీఈఓ ఎన్‌వీజీ ప్రసాద్, డీన్ డాక్టర్ ఎన్.హరినాథ్‌రెడ్డి, హెచ్‌ఎం ఉషా మహేశ్వరి తెలిపారు.

### హోలీగ్రీన్ విద్యార్థుల హవా





పదో తరగతి పబ్లిక్ పరీక్షా ఫలితాల్లో హోలీగ్రీన్ పాఠశాల విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించారు. ఈ ఫలితాల్లో డి.నయనశ్రీలక్ష్మి 593, పి.గీతిక 592, జి.లక్ష్మీశ్రీవర్ధన్ 588, వి.ఆదర్శ్‌రెడ్డి, ఎస్.చిద్విలాస్య 587, కె.జ్ఞానేష్ 582 మార్కులు సాధించారు. హాజరైన తమ విద్యార్థులందరూ ఉత్తీర్ణత సాధించినట్లు డైరెక్టర్లు వేణుగోపాల్‌రెడ్డి, హరినాథరెడ్డి తెలిపారు.

### అభినయ్‌రెడ్డిని గెలిపించుకుందాం



12వ డివిజన్‌లో అభినయ్‌రెడ్డి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం



పెద్దకాపు వీధిలో దొడ్డారెడ్డి ప్రవల్లికారెడ్డి ఎన్నికల ప్రచారం

## క్లుప్తంగా

### సంప్రదాయ ఆహార పదార్థాలతో సంపూర్ణ ఆరోగ్యం

**చంద్రగిరి:** ప్రాచీన సంప్రదాయ ఆహార పదార్థాలను తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ప్రకృతివనం ప్రసాద్ అన్నారు. శ్రీసాయినాథ్ నగర్‌లోని మోహన్‌బాబు యూనివర్సిటీ(ఎంబీయూ)లో సోమవారం సేంద్రియ వ్యవసాయం ఆరోగ్యకరమైన వంటకాలు, ఉత్పత్తులు అనే అంశంపై మదనపల్లెకు చెందిన ప్రకృతివనం ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వీసీ ప్రొఫెసర్ నాగరాజ రామారావు అధ్యక్షత వహించారు. రిజిస్ట్రార్ డాక్టర్ సారథి, రిజిస్ట్రార్ ఈశ్వరయ్య పాల్గొన్నారు.

### రేపు విశ్వంలో ఏపీఆర్‌జేసీ మోడల్ ఎంట్రెన్స్ టెస్ట్

**తిరుపతి ఎడ్యుకేషన్:** తిరుపతి వరదరాజనగర్‌లోని విశ్వం టాలెంట్ స్కూల్లో బుధవారం ఉదయం 10 గంటలకు విద్యార్థులకు ఏపీఆర్‌జేపీ మోడల్ ఎంట్రెన్స్ టెస్ట్ ఉచితంగా నిర్వహించనున్నట్టు విశ్వం విద్యా సంస్థల అధినేత, కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ ఎస్.విశ్వనాథరెడ్డి తెలిపారు. ఏప్రిల్ 25న రాష్ట్ర స్థాయిలో నిర్వహించే ప్రవేశ పరీక్షకు అనుగుణంగా ఈ నమూనా పరీక్ష నిర్వహిస్తున్నట్టు తెలియజేశారు. మరిన్ని వివరాలకు 86888 88802 / 93999 76999లో సంప్రదించాలని సూచించారు.

### ప్రమాదంలో యువకుడి మృతి


**తిరుపతి రూరల్:** ఎదురుగా వెళ్తున్న లారీని ఓవర్‌టేక్ చేయబోయి వెనుకవైపు ఢీకొన్న ఘటనలో ఓ యువకుడు అక్కడికక్కడే మృతిచెందాడు. వివరాలు.. తిరుపతి రూరల్ మండలం, మల్లంగుంట అంబేడ్కర్ కాలనీకి చెందిన దిలీప్(32) బైక్‌పై రామానూజపల్లి సర్కిల్ నుంచి వేదాంతపురం సర్కిల్ వైపు వస్తున్నాడు. బాలాజీ డెయిరీ సమీపంలో ముందు వెళ్తున్న లారీని ఓవర్‌టేక్ చేయబోయి దాన్ని వెనుక వైపు ఢీకొట్టి కిందపడ్డాడు. డివైడర్‌కు తల బలంగా తగలడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. కేసు దర్యాప్తులో ఉంది.

# 'ఆరణి' అక్రమాలు..!

ప్రజాధనానికి జవాబుదారీగా వ్యవహరించాల్సిన ఎమ్మెల్యే అయినప్పటికీ ఎక్కడ అవకాశముంటే అక్కడ అవినీతికి తెరతీసేస్తారు.. కంచే చేను మేసినట్టు ఖాళీ భూమి కనిపిస్తే కబ్జా చేసేస్తారు.. అధికారుల సంతకాలను ఫోర్జరీ చేసి ప్రభుత్వ ఖజానాకు చిల్లు పెట్టేస్తారు.. బాబాయ్ పదవిని అడ్డుపెట్టుకుని అబ్బాయ్ అక్రమాలకు పాల్పడతారు.. అన్న కుమారుడి క్రిమినల్ ఆలోచనలను సదరు ప్రజాప్రతినిధి తూచా తప్పకుండా అమలు చేసేస్తారు.. జేబులోని రూపాయి తీయరు.. యథేచ్ఛగా ఊరి మీద పడి దోచుకున్నారు.. ఎమ్మెల్యేగా నియోజకవర్గ అభివృద్ధిని గాలికి వదిలేశారు.. చివరకు చిత్తూరును సొంతం దిగమింగేశారు.. తమ అక్రమార్జనను కొనసాగించేందుకు కొత్తగా తిరుపతిని ఎంచుకున్నారు. దీంతో తిరునగరి వాసులు అప్రమత్తంగా ఉండాలని బాధితులు హెచ్చరిస్తున్నారు.

- అవినీతిలో బాబాయ్.. అబ్బాయ్ పోటాపోటీ
- ఇసుక దందాలో రూ.3 కోట్లకు పైగా స్వాహా
- తమ సిబ్బందికి సైతం ప్రభుత్వ ఖజానా నుంచి రూ.2.81 కోట్ల వేతనాలు
- కోవిడ్ కాలంలో మార్కెట్ గేటుకు రూ.52లక్షల ఎగవేత
- ఫోర్జరీ సంతకాలతో టెండర్ల భాగోతం
- చిత్తూరును సొంతం దిగమింగి.. తిరుపతికి పాకిన అనకొండలు


చిత్తూరు నగరంలోని సీతమ్స్ సమీపంలో అప్పటికే ఉన్న కూసాలను పడగొట్టి.. కబ్జా చేసిన భూమిలో కొత్తగా నాటించిన కూసాలు


చిత్తూరు మునిసిపల్ కమిషనర్‌తో పాటు అధికారుల సంతకాలు ఫోర్జరీ చేసిన 'ఆరణి'

**చిత్తూరు అర్బన్ :** ప్రజలకు చిత్తశుద్ధితో సేవ చేయాల్సిన పదవిని 'ఆరణి' తన స్వార్థానికి వినియోగించుకున్నారు. వందల ఎకరాల ప్రభుత్వ భూమిని చెరపట్టారు. ఆయన అడుగు జాడల్లోనే వారి అన్న కుమారుడు సైతం భూ దందాలు చేస్తూ రూ.కోట్లకు పడగెత్తాడు. వీరి ఆగడాలను అడ్డుకోవడం ఎవరి తరం కాలేదు. చిత్తూరు 'శ్రీనివాసుడి' అక్రమాలు ఓవైపు .. అబ్బాయ్ క్రిమినల్ ఆలోచనలు చూసి ప్రజలు 'శివ' శివా..! అనుకుంటున్నారు. వీళ్లకు ప్రభుత్వ భూములా...? ప్రైవేటు భూములా అనే తేడాలేదు. తమకు నచ్చిందంటే కబ్జా చేసి కంచెలు వేసేస్తారు. చిత్తూరు బాబాయ్ 'ఆరణి'.. అబ్బాయ్ 'శివ' అవినీతి పర్వంలో కొన్ని..

### ఫోర్జరీ మాయలు..!

- కరోనా సమయంలో చిత్తూరు మార్కెట్‌గేటు తన బినామీల పేరిట సొంతం చేసుకున్న 'ఆరణి'.. చిన్నా,చితకా వ్యాపారుల ముక్కుపిండి రూ.కోట్లు వసూలు చేశారు. అయినప్పటికీ కరోనా సమయంలో తాము ఆశించిన నగదు వసూలు కాలేదని, ఈ మొత్తాన్ని మాఫీ చేయాలని అధికారులను అడ్డుపెట్టుకుని కౌన్సిల్‌లో తీర్మానం చేయించారు. ఫలితంగా కార్పొరేషన్ ఖజానాకు రూ.52 లక్షల నష్టం వాటిల్లింది.
- బూత్‌బంగ్లాను తలపించే 'ఆరణి' ఇంట్లో, తన కంపెనీల్లో పనిచేయడానికి కొత్త స్కెచ్ వేశారు. తమ వద్ద పనిచేసే 27 మందిని మున్సిపల్ కార్పొరేషన్‌లో అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులుగా చేర్పించారు. సొంత పనులకు వీళ్లను వాడుకుని, కార్పొరేషన్ నుంచి నెలకు రూ.18 వేల చొప్పున వేతనాలు ఇచ్చేలా చక్రం తిప్పారు. ఇలా 27 మందికి 58 నెలల పాటు రూ.2.81 కోట్లను వేతనాల రూపంలో కొల్లగొట్టారు.
- ఇక 2017లో బెంగళూరు గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో ఓ టెండర్‌లో పాల్గొనేందుకు 'ఆరణి' కంపెనీకి ఏదైనా కార్పొరేషన్‌లో రూ.వంద కోట్లకు పనులు చేసినట్లు ధ్రువీకరణ పత్రం కావాల్సి వచ్చింది. దీనికోసం చిత్తూరులోని ఇరువారం నుంచి గంగినేనిచెరువు వరకు కాలువ పనులు, చెరువుకట్టపై అభివృద్ధి పనులను చేసినట్లు ఓ సర్టిఫికెట్‌ను బెంగళూరు మహానగర పాలక (బీబీఎంపీ) అధికారులకు అందజేశారు. రూ.280 కోట్ల విలువైన ఈ పనుల్లో తాము తొలివిడతగా రూ.19.35 కోట్ల పనులు పూర్తి చేసినట్లు, దీనికి చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ బిల్లులు కూడా ఇచ్చేసిందని అందులో పేర్కొన్నారు. చిత్తూరు మున్సిపల్ కమిషనర్, ఇంజినీర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, అసిస్టెంట్ ఇంజనీర్ సంతకాలను ఫోర్జరీ చేసి బీబీఎంపీ టెండర్లలో పాల్గొన్నారు. బెంగళూరు అధికారులకు అనుమానం వచ్చి, దీనిపై చిత్తూరు మున్సిపల్ అధికారులకు లేఖ రాశారు. దీన్ని 'ఆరణి' తొక్కిపెట్టడంతో ఏకంగా బీబీఎంపీ అధికారులు చిత్తూరు కార్పొరేషన్ కార్యాలయానికి నేరుగా వచ్చి ఇక్కడి అధికారులను సంప్రదించారు. ధ్రువీకరణ పత్రంలోని సంతకాలు తమవి కాదని, అవి ఫోర్జరీ సంతకాలని తేల్చిచెప్పారు. దీంతో 'ఆరణి' కంపెనీపై బీబీఎంపీ అనర్హత వేటువేసింది. అయితే ఇది ఎవరి కంటాపడకుండా 'ఆరణి' వాస్తవాలను తొక్కిపెట్టేశారు. ఇన్నాళ్లకు పాపం పండడంతో నిజం వెలుగుచూసింది.
- చిత్తూరు మండలంలో 'ఆరణి' చేసిన ఇసుక దందా అంతా ఇంతాకాదు. తన కంపెనీకు చెందిన భారీ యంత్రాలతో యథేచ్ఛగా ఇసుకను తవ్వేసి ఇతర ప్రాంతాలకు తరలించి అమ్మేశారు. ఇలా మూడేళ్ల పాటు సుమారు రూ.3.24 కోట్ల విలువైన ఇసుక అక్రమాలకు పాల్పడ్డారు.

### భూ బకాసురుడు..!

చిత్తూరులో ఆరణి చేసిన భూ దందాలనే ఆదర్శంగా తీసుకున్న శివ అక్రమాలకు అడ్డూ అదుపులేకుండా పోయింది. చిత్తూరు భూ బకాసురుడిగా పేరుతెచ్చుకున్న తన బాబాయ్ 'ఆరణి' చేసిన అక్రమాల్లో శివ తనవంతు పాత్రను పోషించాడు.

- గుడిపాల మండలంలోని పానాటూరు వద్ద 22 ఎకరాల ప్రభుత్వ భూమిని తన బంధువుల పేరిట పట్టా ఇప్పించుకున్నాడు. దీనికి ప్రస్తుతం గేటు ఏర్పాటుచేసి పంటలు పండిస్తున్నారు.
- చిత్తూరు–బెంగళూరు బైపాస్ రోడ్డులో సీతమ్స్ కళాశాల సమీపంలో 74–తిమ్మసముద్రం రెవెన్యూ భూముల వద్ద ఓ అనామకుడి నుంచి రూ.కోటి విలువ చేసే భూములను బలవంతంగా లాక్కున్నారు. అసలు పట్టాదారులపై దౌర్జన్యం చేసి మరీ 2,800 అడుగుల భూమిని కబ్జా చేశారు. భూమికి సొంతవాళ్లు ఏర్పాటు చేసుకున్న ఫెన్సింగ్‌ను తొలగించి కొత్తగా కూసాలను నాటించేశారు.
- చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయాన్ని తన అడ్డాగా మార్చుకున్న 'ఆరణి' అన్నకొడుకు.. ఉద్యోగుల సంఘ గౌరవాధ్యక్షుడిగా తనకు తానే ఓ పదవిని సృష్టించుకున్నాడు. పట్టణ ప్రణాళిక విభాగం నుంచి రూ.5 లక్షలు, రెవెన్యూ విభాగం నుంచి రూ.2 లక్షలు, ప్రజారోగ్య విభాగం నుంచి రూ.50 వేలు చొప్పున ప్రతీ నెలా మున్సిపల్ అధికారుల నుంచి మామూళ్లను ముక్కుపిండి మరీ వసూలు చేశాడు.

ఇన్ని అక్రమాలుచేసిన 'ఆరణి' తన అన్నకొడుకుతో కలిసి తిరుపతికి మకాం మార్చారు. ప్రస్తుతం ఎన్నికల్లో పోటీచేస్తున్న 'ఆరణి' గురించి నిజాలు తెలిసిన తిరుపతి వాసులు ఆందోళన చెందుతున్నారు. ఇంతటి ఘనుడిని అందలం ఎక్కిస్తే తిరుమల శ్రీనివాసుడికే నామాలు పెట్టడం ఖాయమని భయపడుతున్నట్లు సమాచారం.

# ఆశీర్వదించండి..మీ బిడ్డగా సేవ చేస్తా!

- ప్రజల ముంగిటకే సంక్షేమ పథకాలు
- రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా చంద్రగిరి నియోజకవర్గ అభివృద్ధి
- తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి
- జనవాహినితో మంగళం పంచాయతీలో జోరుగా ఎన్నికల ప్రచారం


బహిరంగ సభలో మాట్లాడుతున్న తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

**తిరుపతి మంగళం:** 'మీ ఓటుతో ఆశీర్వదించండి.. మీ బిడ్డగా సేవ చేస్తా'నని తుడా చైర్మన్, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి తెలిపారు. మంగళం పంచాయతీలో సోమవారం ఆ పంచాయతీ ఇన్‌చార్జ్, అధ్యక్షులు చిలమంద హరికృష్ణ ఆధ్వర్యంలో 'మన ఊరికి.. మన మోహిత్' కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళం ఆర్టీవో కార్యాలయం నుంచి చిలమంద హరికృష్ణ నేతృత్వంలో వందల బైక్‌లతో మంగళం పంచాయతీలోని ప్రతి కాలనీలో యువత భారీ ర్యాలీ నిర్వహించారు. పంచాయతీలో అడుగడుగునా మహిళలు హారతులు పట్టి, గజమాలలతో సత్కరిస్తూ అపూర్వ స్వాగతం పలికారు. అనంతరం నారా చంద్రబాబునాయుడు కాలనీలో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి నిర్వహించిన సభకు జనం పోటెత్తారు. జై జగన్, జై మోహిత్‌రెడ్డి అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలోనే ఏపీ అగ్రభాగాన కొనసాగాలంటే జగనన్న ప్రభుత్వం తిరిగి రావాలని స్పష్టం చేశారు. చంద్రగిరి నియోజకవర్గంలో ఎక్కడికెళ్లినా ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తోందన్నారు. సీఎం జగనన్న అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలే ఇందుకు నిదర్శనమన్నారు. రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలోనైనా ఏదైనా ప్రజాప్రయోజన కార్యక్రమం చేపట్టాలంటే.. ముందుగా చంద్రగిరిలో ఎలా చేశారో తెలుసుకొని.. ఇతర ప్రాంతాలలో చేపట్టిన పరిస్థితిని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తీసుకొచ్చారని గుర్తుచేశారు. చంద్రగిరి నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఒక ప్రత్యేక నియోజకవర్గంగా తీర్చిదిద్దారని కొనియాడారు. మంగళం పంచాయతీలో ఎన్నడూ లేనంతగా సుమారు రూ.9కోట్లతో అభివృద్ధి పనులు చేసిన ఘనత తన తండ్రి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికే దక్కుతుందన్నారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా చంద్రగిరి అసెంబ్లీ నుంచి అవకాశం కల్పిస్తే.. కనీవినీ ఎరుగని రీతిలో చంద్రగిరి అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.


స్థానికులను ఆప్యాయంగా పలకరిస్తున్న మోహిత్‌రెడ్డి

### మంగళంలో జోరుగా ఎన్నికల ప్రచారం

మంగళంలోని మిట్టగాంధీపురం, మంగళం గ్రామంలో పార్టీ డివిజన్ అధ్యక్షులు ప్రళయకావేరి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి గడపలోనూ మోహిత్‌రెడ్డికి హారతులు పట్టి నీరాజనం పలికారు. అనంతరం మంగళం గ్రామంలో నిర్వహించిన సభలో మోహిత్‌రెడ్డి మాట్లాడుతూ 'ఓట్లు వేసి నన్ను ఆశీర్వదించండి.. మీ ఇంటి బిడ్డగా సేవలందిస్తా'నని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ వరలక్ష్మి రాంబాబు, ఉప సర్పంచ్ బైరెడ్డి రమేష్, ఎంపీటీసీ లక్ష్మీగణేష్, మంగళం పంచాయతీ అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి, పార్టీ నాయకులు గుణశేఖర్‌రెడ్డి, బత్తల గోపి, ఎస్సీసెల్ బాబు, మణి, వెంకటేష్, లక్ష్మయ్య, దినేష్, కన్నయ్య, విజయ, పుష్పరాజ్, బాబ, గిరి, రహీమ్ పాల్గొన్నారు.

### వరప్రసాద్‌కు బీఎండబ్ల్యూ కారు


వరప్రసాద్‌రావు వెలగపల్లి

**తిరుపతి అర్బన్:** తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గ ఎంపీ అభ్యర్థిగా భారతీయ జనతాపార్టీ తరఫున వెలగపల్లి వరప్రసాద్ రావు సోమవారం తిరుపతి కలెక్టరేట్‌లో నామినేషన్ వేశారు. ఆయన తన నామినేషన్‌ను ఆర్వోకు అందజేశారు. ఈ సందర్భంగా తాను సమర్పించిన అఫిడవిట్‌లో తనకు బీఎండబ్ల్యూ కారు ఉన్నట్టు పేర్కొన్నారు.

**అఫిడవిట్ వివరాలు**

అభ్యర్థి– వరప్రసాద్‌రావు వెలగపల్లి
పార్టీ – భారతీయ జనతాపార్టీ
విద్యార్హత –పీహెచ్‌డీ, ఆంధ్ర యూనివర్సిటీ, విశాఖపట్నం
ఆయన పేరుపై బంగారం– రూ.8వేలు
భార్య వద్ద బంగారం – రూ.27,00,000
ఆయన చేతులో నగదు– రూ.30,545
భార్య చేతిలో నగదు– రూ.4,130
ఆయన పేరుపై చరాస్తులు– రూ.4,55,83,458
భార్య చరాస్తులు – రూ.8,56,67,042
భార్యపై స్థిరాస్తులు –రూ.3,10,48,300
ఆయన అప్పులు –రూ.30,97,323
భార్య అప్పులు –రూ.1,46,86,352
భార్యపై భవనాలు విలువ– రూ.60,00,000
బీఎండబ్ల్యూ కారు– రూ.2,05,03,000
ఆయన పేరుపై బ్యాంక్‌లో నగదు డిపాజిట్లు – రూ.2,02,63,633
ఆయన భార్యపై బ్యాంక్‌లో నగదు డిపాజిట్లు– రూ.10,72,989
కేసులు – లేవు

### వైఎస్‌ఆర్ సీపీలో చేరిక



**తిరుపతి మంగళం:** మంగళంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సమక్షంలో పాకాల మండలం గాదంకి పంచాయతీ ఇరుగు రంగయ్యగారిపల్లికి చెందిన జనసేన యువత వందల సంఖ్యలో వైఎస్‌ఆర్ సీపీలో చేరారు. వారికి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. యువతకు వన్నె తెచ్చే యువనాయకుడు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ మోహిత్ గెలుపునకు నిరంతరం కృషి చేస్తామని జనసేన యువత చెప్పారు. పార్టీలో చేరిన వారిలో మునికృష్ణ, రాజు, మురళీ కార్తీక్, నాగార్జున, వెంకటాద్రి, మహేష్, వెంకటేష్, పురుషోత్తం, దిలీప్, విలేష్, ఇరుగు మహేష్ , ప్రవీణ్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో గాదంకి సర్పంచ్ నాగభూషణం, గిరిధర్, దిలీప్, చాణక్య పాల్గొన్నారు.

**ఎర్రావారిపాళెంలో..**

**తిరుపతి రూరల్:** ఎర్రావారిపాలెం పంచాయతీలో టీడీపీని వీడి వైఎస్‌ఆర్ సీపీలో చేరారు. సోమవారం తుమ్మలగుంట నివాసం వద్ద తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సమక్షంలో అరుణ్‌కుమార్ నాయుడు, ముని నాయుడు, తరుణ్ నాయుడు, అశోక్‌కుమార్ నాయుడు, ఈశ్వర్ నాయుడు తోపాటు 10 కుటుంబాలు వైఎస్‌ఆర్ సీపీ కండువాలు కప్పుకున్నారు. సర్పంచ్ సుబ్రహ్మణ్యం, ఎంపీటీసీ సునీల్, రెడ్డప్పరెడ్డి , శ్రీరాములు, రఘు పాల్గొన్నారు.

### సెల్ఫీ టైమ్



మంగళంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డితో సెల్ఫీలు దిగుతున్న గ్రామస్తులు

### సంక్షేమం, అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి


ప్రచారం చేస్తున్న వైఎస్‌ఆర్ సీపీ నాయకులు

**రామచంద్రాపురం:** నియోజకవర్గంలో జరిగిన సంక్షేమం, అభివృద్ధిని చూసి చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఆశీర్వదించాలని ఎంపీపీ ఏపీ బ్రహ్మానందరెడ్డి, జడ్పీటీసీ ఢిల్లీ భానుకుమార్ రెడ్డి, వైఎస్‌ఆర్ సీపీ మండల కన్వీనర్ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పెద్దినాయుడుకండ్రిగ, శెట్టివారిపల్లి, కేకేవీపురం, చిట్టత్తూరు గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్‌ఆర్ సీపీ నాయకులు దామోదర్‌రెడ్డి, ఎంపీటీసీ మంజుల, జ్యోతి, జానకీరాం, నరేష్, రాంబాబు, సతీష్, పూర్ణచంద్ర, కాటయ్య, మురళి, డివిజన్ అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి, సర్పంచి గణపతిరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

### తిరుచానూరులో సైకిల్‌కు ఎదురు దెబ్బ


వైఎస్సార్‌సీపీలో చేరిన యువతతో తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, ఎంపీటీసీ నరేష్‌రెడ్డి

**తిరుపతి రూరల్:** తిరుపతి రూరల్ మండలంలో వైఎస్సార్‌సీపీ దూకుడు పెంచింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ ఫలాలు, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి చేసిన అభివృద్ధి, సేవా కార్యక్రమాలకు పల్లె పల్లెలో విశేష ఆదరణ లభిస్తోంది. మేజర్ పంచాయతీ తిరుచానూరులో సైతం పెద్ద సంఖ్యలో యువత వైఎస్సార్‌సీపీలో చేరారు. సోమవారం తుమ్మలగుంట నివాసం వద్ద తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సమక్షంలో సర్పంచ్ రామచంద్రారెడ్డి, ఎంపీటీసీ నరేష్‌రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీకి చెందిన చందు, తరుణ్, రాజు, శశి, రమేష్, క్రాంతి, రాకేష్, సాయి, హేమంత్, ఉదయ్‌తోపాటు మొత్తం 25 మంది వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి మోహిత్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం వారందరికీ ఎంపీటీసీ నరేష్‌రెడ్డి పేరు పేరున పరిచయం చేశారు. ఎంపీటీసీ నరేష్, వెంకటేష్, మునీంద్రా, హరి, 6వ వార్డ్ మెంబర్ రవి పాల్గొన్నారు.

### అభివృద్ధి చేశాం.. అన్నయ్యను గెలిపించండి


తిరుమలనగర్‌లో ఇంటింటి ప్రచారం

**తిరుపతి మంగళం:** చంద్రగిరి నియోజకవర్గంలో ప్రతి పల్లెను ప్రగతి పథంలో నడిపించాం.. చేసిన అభివృద్ధి పనులను గుర్తించి మోహిత్ అన్నయ్యను ఆశీర్వదించండి.. మళ్లీ గెలిచాక మరింత అభివృద్ధి చేసి చూపిస్తారని ఆయన సోదరుడు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి అభ్యర్థించారు. మంగళంలోని తిరుమలనగర్ పంచాయతీలో సోమవారం ఇన్‌చార్జ్ గుండ్రాజు శివశంకర్‌రాజు, అధ్యక్షుడు మొదలియార్ రమేష్, గుండ్రాజు వంశీకృష్ణ ఆధ్వర్యంలో చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి ప్రచారం నిర్వహించారు. తిరుమల శేషాచలనగర్‌లో మహిళలు పెద్ద ఎత్తున హారతులు పట్టి నీరాజనం పలికారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఇకపై కూడా కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి గెలుపు కోసం ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. సర్పంచ్ వకుళ, ఉపసర్పంచ్ తిరుమలప్రసాద్‌బాబు, గురవయ్య, రాము, శేఖర్, వరలక్ష్మి, పుండరీకాక్ష పాల్గొన్నారు.

**నూతన వధూవరులకు అభినందనలు**

**చంద్రగిరి:** నూతనంగా వివాహం చేసుకున్న వధూవరులను యువ నాయకుడు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి అభినందించారు. అగరాలకు చెందిన వైఎస్‌ఆర్ సీపీ సీనియర్ నాయకుడు షేక్ ఖాదర్ బాషా మేనల్లుడు షేక్ జమాలుద్దీన్ నిఖా కార్యక్రమానికి చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి హాజరయ్యారు. అనంతరం నిఖాలో పాల్గొన్న ఆయన నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. నాయకులు దేవారెడ్డి, సర్పంచ్ భాస్కర్‌రెడ్డి, మహ్మద్ షాహీర్, పటాన్ రహీం, మాదిరి సోమశేఖర్ రెడ్డి, మల్లం రాజశేఖర్, ఉమార్ సాహెబ్, నియాజ్ బషీర్, లాలు, షరీఫ్, ఉస్మాన్, మైక్ రఫీ, సందిపుట్టి బాలకృష్ణ తదితరులున్నారు.

## క్లుప్తంగా

### మృతురాలికి ఘన నివాళి



లక్ష్మమ్మ మృతదేహానికి నివాళులర్పిస్తున్న చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి

చంద్రగిరి: రాయలపురానికి చెందిన లక్ష్మమ్మ (66) అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. సమాచారం అందుకున్న యువ నాయకుడు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి రాయలపురం చేరుకున్నారు. అనంతరం లక్ష్మమ్మ భౌతిక కాయానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పారు. ఆయన వెంట సర్పంచ్ వెంకటయ్య, డివిజన్ అధ్యక్షుడు కుప్పిరెడ్డి భాస్కర్‌రెడ్డి, హరి తదితరులున్నారు.

# వైఎస్ఆర్ సీపీలో అన్ని వర్గాలకు సముచిత స్థానం

- చిన్నగొట్టిగల్లులో చెవిరెడ్డి లక్ష్మికి బ్రహ్మరథం



చిన్నగొట్టిగల్లులో ప్రచారం నిర్వహిస్తున్న చెవిరెడ్డి లక్ష్మి

భాకరాపేట: వైఎస్ఆర్ సీపీలో అన్ని వర్గాల ప్రజలకు సముచిత స్థానం కల్పించినట్లు చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మి పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రమైన చిన్నగొట్టిగల్లులో తమ కుమారుడు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని చంద్రగిరి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని ఇంటింటికీ వెళ్లి సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలతోపాటు, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి చేపట్టిన పలు సేవా కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి లక్ష్మి మాట్లాడుతూ తమ కుటుంబం నియోజకవర్గ ప్రజలేనన్నారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారన్నారు. నియోజక వర్గంలో మరింత అభివృద్ధి జరగాలన్నా, ప్రజలు సంతోషంగా ఉండాలన్నా మోహిత్‌రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాలన్నారు. చిన్నగొట్టిగల్లులో మహిళలు పెద్ద యేత్తున ప్రచారానికి తరలిరావడంపై ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాలం యుగంధర్‌రెడ్డి, జడ్పీటీసీ స్వరూప, మండల పార్టీ అధ్యక్షుడు కొండారెడ్డి, డివిజన్ పార్టీ అధ్యక్షుడు అక్బర్, సర్పంచ్ మనోహర్, మాజీ సర్పంచ్ భాస్కర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఖదీర్‌అహ్మద్, నాయకులు బావాజీ, ఇర్షాద్, అమర్‌నాథ్, ద్వారకనాథరెడ్డి, విజయ్, రామయ్య, రమణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడుల ప్రతిభ

- 582 మార్కులతో మెరిసిన తిరుచానూరు విద్యార్థి వరుణ్
- తిరుపతి రూరల్ మండలంలో 77 శాతం ఉత్తీర్ణత
- 96 శాతం ఉత్తీర్ణతతో తుమ్మలగుంట టాప్

తిరుపతి రూరల్: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ బడుల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభతో రికార్డు స్థాయి మార్కులను సాధించారు. తిరుపతి రూరల్ మండలంలోని 10 ప్రభుత్వ హైస్కూల్స్ పరిధిలో మొత్తం 498 మంది పదో తరగతి విద్యార్థులు ఉన్నారు. ఇందులో 9 మంది పరీక్షలకు గైర్హాజరయ్యారు. 489 మంది పరీక్షలకు హాజరయ్యారు. ఇందులో 376 మంది ఉత్తీర్ణత సాధించారు. 113 మంది ఫెయిలయ్యారు. మండలం మొత్తం 77శాతం పాస్ అయ్యారు.

**అమ్మవారి చెంత మార్కుల పంట**



ఎం.వరుణ్‌కుమార్, బి.రాజేష్, ఎస్.పవన్‌కుమార్

తిరుపతి రూరల్ మండలంలో తిరుచానూరు జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు మండలంలోని టాప్ త్రీ ర్యాంకులను కైవసం చేసుకున్నారు. తిరుచానూరు హైస్కూల్లో మొత్తం 149 మంది పరీక్షలు రాస్తే అందులో 102 మంది ఉత్తీర్ణత సాధించారు. స్కూల్‌కు చెందిన ఎం.వరుణ్‌కుమార్ 582 రికార్డు స్థాయి మార్కులను సాధించాడు. మండలంలో ఇదే టాప్ మార్కులు. అదే స్కూల్‌కు చెందిన బి.రాజేష్ 578, ఎస్.పవన్‌కుమార్ 575 మార్కులను సాధించి మండల స్థాయిలో రెండు, మూడు స్థానాల్లో నిలిచారు. మండల వ్యాప్తంగా 42 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులను సాధించారు.

**మండలంలో తుమ్మలగుంట టాప్**

తిరుపతి రూరల్ మండలంలో తుమ్మలగుంట జెడ్పీ హైస్కూల్ నెంబర్ వన్ ప్లేస్‌లో నిలిచింది. స్కూల్‌లో మొత్తం 28 మంది పరీక్షలకు హాజరయ్యారు. ఇందులో 27 మంది పాస్ అయ్యారు. 96 శాతం పాస్‌తో మండలంలోనే టాప్‌లో నిలిచింది. చెర్లోపల్లి 89 శాతం, దామినేడు 88 శాతం, పద్మావతిపురం 84 శాతం, దుర్గసముద్రం 77 శాతం, పెరుమాళ్లపల్లి 71 శాతం, ఎంఎం కండ్రిగ, మల్లంగుంట 70 శాతం చొప్పున, తిరుచానూరు, ఓటేరులో 68 శాతం చొప్పున ఉత్తీర్ణత సాధించారు.

**పది పరీక్షలలో 90.22 శాతం ఉత్తీర్ణత**



కుసుమ, చాందిని, ఇందు

రామచంద్రాపురం: పదో తరగతి పరీక్షా ఫలితాలలో 90.22 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓలు మార్కండేయనాయుడు, జయవేలు తెలిపారు. సోమవారం స్థానిక మండల విద్యావనరుల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9 ఉన్నత పాఠశాలల్లో 275 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 252 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు చెప్పారు. నెత్తకుప్పం ఉన్నత పాఠశాలకు చెందిన కుసుమ 568 మార్కులతో ప్రథమ స్థానంలో నిలువగా, అదే పాఠశాలకు చెందిన చాందిని 564 మార్కులతో ద్వితీయ స్థానంలో, ఇందు 559 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచింది. పది పరీక్షలలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను ఎంఈఓ, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు.

**చంద్రగిరిలో...**



చిన్మయి

చంద్రగిరి: పదో తరగతి పరీక్ష ఫలితాలలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. మండల వ్యాప్తంగా 11 పాఠశాలలోని 577 మంది విద్యార్థులకుగాను 568 విద్యార్థులు పరీక్షలు రాశారు. సోమవారం వెలువడిన పరీక్ష ఫలితాలలో 508 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి, 89.44శాతం మండలంలో ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ లలిత కుమారి తెలిపారు.

**బాలికలకే మొదటి మూడు ర్యాంకులు**

సోమవారం విడుదలైన పది పరీక్ష ఫలితాలలో మండల స్థాయి మొదటి మూడు ర్యాంకులు బాలికల ఖాతాలో నిలిచాయి. 600కు గాను 588 మార్కులతో చంద్రగిరికి చెందిన చిన్మయి మొదటి స్థానంలో నిలవగా, 582 మార్కులతో అనూష, 581 మార్కులతో జ్యోత్స్న నిలిచారు.

**పాకాలలో...**



రెడ్డి దీపిక, వి.మౌనిక, పి.యశస్విని

పాకాల: పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో పాకాల మండల విద్యార్థినీవిద్యార్థులు 87 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ బాబ్జీ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ మండల స్థాయిలో పాకాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన రెడ్డిదీపిక 571 మార్కులు, మొగరాల జెడ్పీ హైస్కూల్‌కి చెందిన వి.మౌనిక 562 మార్కులు, గాదంకి జెడ్పీ హైస్కూల్‌కి చెందిన పి.యశస్విని 551 మార్కులతో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారని తెలిపారు. అలాగే పాకాల, మొగరాల, ఓసీ పల్లి, గాదంకి, కె.వడ్డేపల్లి, దామలచెరువు ఉన్నత పాఠశాలల నుంచి మొత్తం 364 మంది 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరు కాగా అందులో 321 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని పేర్కొన్నారు.

**పదిలో మెరిసిన విద్యార్థులకు సన్మానం**

భాకరాపేట: ఎర్రావారిపాళెం మండలం యల్లమంద జడ్పీ హైస్కూల్‌లో పదో తరగతిలో ప్రథమ, ద్వితీయ స్థానంలో మార్కులు సాధించిన విద్యార్థులను వైఎస్ఆర్ సీపీ యువ నాయకుడు చెంగల్‌రెడ్డి సన్మానించారు. సోమవారం పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచిన బొగ్గల గౌరీ(550), ద్వితీయ స్థానంలో మార్కులు సాధించిన గుండ్లూరి కార్తీక్(546)ను వారి ఇంటికి వెళ్లి సన్మానించి, గ్రామంలో స్వీట్స్ పంచి పెట్టి, వారి కుటుంబ సభ్యులకు స్వీట్స్ అందజేశారు.